## ముగిసిన శ్రామనేర్ బౌద్ధ ఆచార్య శిబిరం

ఎదులాపురం, అక్టోబర్ 19: ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని అశోక్ బుద్ధ విహార్‌లో నిర్వహిస్తున్న శ్రామనేర్ బౌద్ధ ఆచార్య శిబిరం గురువారంతో ముగిసింది. భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా బంతే శీల్ రత్న, బంతే బోధి హాజరయ్యారు. ముందుగా గౌతమ బుద్ధుడు, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమంలో బౌద్ధ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి రత్నజాడే ప్రజ్ఞాకుమార్, ఉపాధ్యక్షుడు అబ్బారావు, జిల్లా అధ్యక్షుడు దయానంద్, కాంతారావు, జితేందర్, గంగారం, రాజు తదితరులున్నారు.

# 1950

- ఓటరు వివరాలు, ఫ్రలోభాలపై ఫిర్యాదు చేసేందుకు టోల్ ఫ్రీ నంబర్
- ఆదిలాబాద్ కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు

ఆదిలాబాద్, అక్టోబరు 19 (నమస్తే తెలంగాణ): ఆదిలాబాద్ జిల్లాలో ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. ఈ ఎన్నికల్లో ప్రజలు తమ ఓటుహక్కును వినియోగించుకునేందుకు అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నారు. ఓటు వినియోగంపై విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నారు. ఈ నెల 4న ఓటరు తుదిజాబితా విడుదల చేయగా, అక్టోబరు 30 వరకు ప్రజలు తమ ఓటును నమోదు చేసుకునే అవకాశం ఎన్నికల కమిషన్ కల్పించింది. ప్రజలు తమ ఓటు జాబితాలో ఉందా, లేకపోతే ఏమి చేయాలి, ఎవరిని సంప్రదించాలి, వారి ఫోన్ నంబరు, పోలింగ్ కేంద్రాలు ఎక్కడ ఉన్నాయి, ఇతర వివరాలు తెలుసుకునేందుకు చర్యలు తీసుకుంది. ఇందులో భాగంగా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూంను ఏర్పాటు చేసింది. ఈ సహాయ కేంద్రం ద్వారా ప్రజలకు పలు రకాల సేవలు అందుతాయి.

### 1950 ఫిర్యాదు చేయవచ్చు..

ఆదిలాబాద్ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూంలో ఓటర్ల సమస్యల పరిష్కారం కోసం అధికారులు 1950 టోల్ ఫ్రీ నంబరును అందుబాటులోకి తీసుకువచ్చారు. ప్రజలు తమ వివరాలతో పాటు అభ్యర్థులు ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించినా, ఓటర్లను ప్రలోభాలకు గురిచేసినా టోల్ ఫ్రీ నంబరుకు ఫిర్యాదు చేయవచ్చు. కంట్రోల్ రూంలో సిబ్బంది మూడు షిఫ్టుల్లో 24 గంటల పాటు విధులు నిర్వహిస్తారు. ప్రతి షిఫ్టులో నలుగురు సిబ్బంది ఉంటారు. 1950 ఫోన్ చేయగానే వారి సమస్యలు తెలుసుకుంటారు. ఫోన్ చేసిన వారి వివరాలను రిజిష్టర్‌లో నమోదు చేసుకుని సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చి తగిన చర్యలు తీసుకుంటారు. కంట్రోల్ రూంలో ఫోన్ ఎవరూ తీయకపోతే కాల్ నేరుగా ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు కనెక్ట్ అవుతుంది. జిల్లాలో రెండు నియోజకవర్గాల పోలింగ్ నవంబరు 30న జరగనుండగా అప్పటి వరకు ప్రజలకు కంట్రోల్ రూం ద్వారా సేవలు అందుబాటులో ఉంటాయి.



కంట్రోల్ రూం కార్యాలయం


బతుకమ్మతో కలెక్టర్, ఎస్పీ

## పోలింగ్ కేంద్రం తనిఖీ

భైంసా, అక్టోబర్, 19: పట్టణంలోని ఆశ్రమ పాఠశాలలో గల పోలింగ్ కేంద్రాన్ని గురువారం కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రంలో కరెంటు, మంచినీటి సౌకర్యం తదితర వంటి ఏర్పాట్లను పోలింగ్ నాటికి ఏర్పాటు చేయాలన్నారు. అంతేగాకుండా డీఆర్‌డీవో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఓటింగ్ శాతాన్ని పెంచేలా అధికారులు కృషి చేయాలన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ హక్కును వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం బతుకమ్మ వేడుకలో పాల్గొన్నారు. ఇందులో డీఆర్డీవో విజయలక్ష్మి, ఆర్డీవో కోమల్ రెడ్డి, ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

## స్కంద మాత రూపంలో అమ్మవారు


ఆలయం ప్రాంగణంలో భక్తులు

బాసర, అక్టోబరు 19 : అమ్మవారి నవరాత్రోత్సవాల సందర్భంగా ఐదో రోజు గురువారం అమ్మవారు స్కంధమాత రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు తమ పిల్లలకు అమ్మవారి సన్నిధిలో అక్షరాభ్యాస పూజలు నిర్వహించారు. తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా మహారాష్ట్ర, కర్ణాటక, తదితర రాష్ట్రాల నుంచి భక్తులు అమ్మవారి దర్శనానికి తరలి వచ్చారు. గంటల పాటు క్యూలో వేచి ఉంటున్నారు. అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు, మొక్కులు చెల్లించుకుంటున్నారు. భక్తుల తమ పిల్లలకు ఇబ్బంది కాకుండా పిల్లలకు పాలిచ్చేందుకు ప్రత్యేక ఏర్పాటు చేశారు. కాగా శుక్రవారం మూల నక్షత్రం కావడంతో బాసరకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉంది. దీని కోసం అధికారులు భక్తులకు ఇబ్బందులు కలుగకుండా తగు ఏర్పాట్లు చేశారు.

# నాడు వారి ప్రాణ త్యాగఫలమే..

- నేటి ప్రశాంత జిల్లాకు కారణం
- ఆదిలాబాద్ ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి
- 57 మంది అమరవీరుల ముఖచిత్రాలతో స్థూపం ఏర్పాటు


రక్తదాన శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి

ఎదులాపురం,అక్టోబర్ 17: ఒకప్పటి పోలీసుల ప్రాణత్యాగాల ఫలితమే ఇప్పటి ప్రశాంతమైన జిల్లాకు కారణమని జిల్లా ఎస్పీ డీ ఉదయ్ కుమార్ రెడ్డి అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం(ఫ్లాగ్ డే) సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలోని పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ముందుగా జిల్లా ఎస్పీ అమరవీరుల స్థూపం చిత్రపటం వద్ద జ్యోతిని వెలిగించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రక్తదాన శిబిరన్ని జిల్లా ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 57 మంది పోలీసుల ప్రాణత్యాగాలు ఇప్పుడు ప్రశాంతమైన జిల్లాకు కారణమని గుర్తుచేశారు. వారి సంస్మరణ సందర్భంగా జిల్లా హెడ్‌క్వార్టర్స్‌లో అమరవీరుల ముఖచిత్రాలతో నూతన స్తూపాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆదేవిధంగా ఈ రక్తదాన శిబిరం వల్ల ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో తలసేమియా వ్యాధిగ్రస్తులకు రక్తం అవసరం ఎక్కువగా ఉన్నందున, ప్రజలు ముందుకు వచ్చి రక్తదానం చేయడం శుభపరిణామమన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ల నుంచి సిబ్బంది, పట్టణంలో వివిధ వార్డులకు సంబంధించిన ప్రజలు, యువజన సంఘాలు,ఉద్యోగులు 152 మందితో పాటు జిల్లా ఎస్పీ రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ముఖ్యంగా దివ్యాంగులు, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొనడం విశేషమన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సీ సమయ్‌జాన్‌రావు, డీఎస్పీ వీ ఉమేందర్, ఉట్నూర్ డీఎస్పీ సీహెచ్ నాగేందర్, వర్టికల్ డీఎస్పీ పోతారం శ్రీనివాస్, సీఐలు కే.సత్యానారాయణ, ఏ.అశోక్, ప్రణయ్ కుమార్, చంద్రశేఖర్, ప్రేమ్ కుమార్, శ్రీనివాస్, ఆర్ఐ సీఐలు నవీన్ కుమార్, టీ.మురళి,కార్తీక్, స్వామి రిమ్స్ వైద్యులు, నర్సులు, టెక్నీషియన్లు సిబ్బంది ఉన్నారు.

## 'అగ్నిపథ్' కు నిఖిత ఎంపిక గర్వకారణం


నిఖితను సన్మానిస్తున్న ఎస్పీ ఉదయ్‌కుమార్ రెడ్డి

ఎదులాపురం,అక్టోబర్19: రాష్ట్రం నుంచి అగ్నిపథ్ దళానికి జిల్లాకు చెందిన పోతివాల్ నిఖిత ఎంపికవడం ఆదిలాబాద్‌కు గర్వకారణమని జిల్లా ఎస్పీ డీ ఉదయ్ కుమార్ రెడ్డి అన్నారు. ఈమేరకు జిల్లా కేంద్రంలోని పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో గురువారం నిఖితకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. అన్ని రంగాల్లో యువత రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వీ ఉమేందర్, జిల్లా యువజన సంఘాల జిల్లా అధ్యక్షుడు బాల శంకర్ కృష్ణ, నిఖితా సింగ్ కోచ్ లక్ష్మణ్ సింగ్, రాణా ప్రతాప్ సింగ్, పసుపు లరాజు ఉన్నారు.

# రూ. 4. 15 లక్షలు పట్టివేత


సిర్పెల్లి (హెచ్) వద్ద పట్టుబడ్డ నగదుతో పోలీసులు

భైంసాటౌన్, అక్టోబర్, 19: భైంసా– నిర్మల్ రహదారి మాటేగాం టోల్‌ప్లాజా సమీపంలో రూ. 65 వేలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. గురువారం భైంసారూరల్ పోలీసులు ఈ మార్గంలో వాహనాలు తనిఖీ చేస్తున్నారు. లక్ష్మెట్టిపేట్ నుంచి భైంసాకు కారులో వస్తున్న షాహిద్ వద్ద రూ. 65 వేల నగదును గుర్తించారు. ఎన్నికల కోడ్ అమలులో నేపథ్యంలో నగదు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.

### మద్యం పట్టివేత

మండలంలోని చింతల్‌బోరి గ్రామానికి చెందిన శంకర్ మద్యం విక్రయిస్తుండగా అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా గురువారం మద్యం విక్రయిస్తున్నట్లు సమాచారంతో దాడులు నిర్వహించి రూ. 25 వేల మద్యం స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

### కుభీర్‌లో రూ.3.50 లక్షలు

కుభీర్, అక్టోబర్ 19: కుభీర్ మండలంలోని సిర్పెల్లి(హెచ్) చెక్ పోస్టు వద్ద తనిఖీల్లో రూ.3.5లక్షలు నగదు పట్టుబడినట్లు కుభీర్ ఎస్ఐ ఎండీ షరీఫ్ తెలిపారు. కుభీర్‌లోని పోలీస్ స్టేషన్లో గురువారం ఆయన పట్టుబడ్డ నగదుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. రోజూ వారీగానే వాహనాల తనిఖీ చేస్తుండగా, మహారాష్ట్రలోని భోఖర్‌కు చెందిన గణేశ్ వద్ద ఈ నగదు పట్టుబడిందని, ఎలాంటి పత్రాలు లేకపోవడంతో నగదును సీజ్ చేసినట్లు వివరించారు. సిబ్బంది ఉన్నారు.


క్రీడాకారులను సన్మానిస్తున్న డీడీ దిలీప్

## జాతీయ స్థాయి క్రీడాకారులకు సన్మానం

ఉట్నూర్,అక్టోబర్19: ఇటీవల అథ్లెటిక్స్‌లో జాతీయ స్థాయిలో రాణించిన గిరిజన క్రీడాకారులను గిరిజన సంక్షేమశాఖ డీడీ దిలీప్ కుమార్ గురువారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించడం ఉట్నూర్ ఐటీడీఏకు గర్వకారణమన్నారు. గిరిజన క్రీడాకారులకుమరింత ప్రోత్సాహం అందించేందుకు కృషి చేస్తామన్నారు. పతకాలు సాధించిన శ్రీకాంత్, సోము, లింగు, పరుశురాం, సతీశ్‌ను సన్మానించి, నగదు అందించారు. వీరిని ప్రోత్సహించిన సునంద్, లక్ష్మీరాంను అభినందించారు. జావెలిన్ త్రోలో జాతీయ స్థాయి రికార్డు నెలకొల్పిన సతీశ్ జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తెచ్చారన్నారు. ఏపీవో ఆత్రం భాస్కర్, క్రీడాధికారి పార్థసారథి, ఏవో రాంబాబు, ఏసీఎంవో అర్క జగన్, ఏటీడీవో క్రాంతి, హెచ్ఎం చందన్, దేవ్‌రావు, పాల్గొన్నారు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆదిలాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677